క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
Happy 75th Independence Day
తెలంగాణ జిల్లాలు
సోమవారం 28 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## బంజారాహిల్స్‌లో 1.5 కేజీల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న బి.రఘు(25) సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల రఘుకు మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన షేక్ అమ్జాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను గంజాయి తీసుకువచ్చి ఇస్తానని, దాన్ని కస్టమర్లకు అమ్మితే భారీగా లాభాలు వస్తాయని అమ్జాద్ చెప్పడంతో గత కొంతకాలంగా రఘు గంజాయి విక్రయిస్తున్నాడు. బంజారాహిల్స్ రోడ్ నెం 13లోని శ్మశానవాటిక, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న హెచ్ న్యూ విభాగం సిబ్బంది, బంజారాహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. నిందితుడు శ్మశానవాటికలోకి రాగానే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ నిర్వహించగా బ్యాగులో 1.5 కేజీల గంజాయి లభ్యమయింది.



## బంగారం తాకట్టులో గోల్‌మాల్

- వేలం పేర దందా...
- బ్యాంకు అధికారులు, అప్రైజర్ల మిలాఖత్
- బినామీలతో తక్కువ ధరకే బంగారం కొట్టేస్తున్న వైనం
- తాకట్టుదారులకు కుచ్చుటోపి...

కరీంనగర్, (క్రైమ్ మిర్రర్): అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల బంగారాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, గోల్డ్‌లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణం తీసుకుంటాం. తిరిగి రుణం చెల్లించని పక్షంలో బ్యాంకులు బంగారం వేలం పేరిట గోల్‌మాల్ దం దాకు తెరలేపుతున్నారు. ఓపెన్‌యాక్షన్ జరుగకుండా బ్యాంకులు, గోల్డ్‌లోన్ సంస్థ అధికారులు, అప్రైజర్లు కలిసి ఒక రేటు కట్టి తాకట్టుదారులకు కుచ్చు టోపి పెడుతున్నారు. లక్షల రూపాయల బంగారాన్ని బినామీ లతో కొట్టేస్తున్నారు. ఇప్పటివరకు ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థల్లోనే ఈ తరహా దందా జరుగగా ఇప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులకు సైతం పాకింది.

2లో

## సైబర్ వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

సైబర్ నేరగాళ్లు రోజుకో రకంగా మోసానికి తెగబడుతున్నారు. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి స్టాక్స్ ట్రేడింగ్ చేస్తే లాభాలొస్తాయంటూ నమ్మించి రూ. 56.12 లక్షలు సైబర్ దోపిడీకి పాల్పడ్డారు. రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించిన వివరాలు .. సైనిక్‌పురికి చెందిన ఐటీ ఉద్యోగి. ఈ ఏడాది మార్చి నెలలో ఏ5 అస్క్ ఎక్సుక్లూజివ్ ఇన్వెస్టర్స్ అండ్ 1-1వీ1 వీఐపీ గ్రూప్ ఎక్సేంజింగ్ అండ్ ప్రమోటింగ్ ట్రేడింగ్ అనే వాట్సాప్ గ్రూప్‌లో నంబర్‌ను యాడ్ చేశారు. అందులో ఉన్న వాళ్లు ఫలానా స్టాక్స్ ఈ రోజు చాలా ట్రెండింగ్‌లో ఉంటాయి, ఐపీఓలు ఇలా వివిధ రకాల స్టాక్స్ గూర్చి చర్చించుకుంటారు.



# కదం తొక్కుతూ.. ఎల్కతుర్తి వైపు

### రజతోత్సవ సభకు కదిలిన గులాబీ దండు

### ప్రతి డివిజన్‌లో గులాబీ జెండాను ఎగరేసిన నేతలు

### సొంత వాహనాలతో స్వచ్ఛందంగా తరలిన జనం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బహిరంగ సభలు, సమావేశాలకు బీఆర్ఎస్ పెట్టింది పేరు.. సందర్భం ఏదైనా ప్రాంగణ వేదిక కిక్కిరిసిపోవాల్సిందే.. ఎటూ చూసినా గులాబీ మాయం కావాల్సిందే.. సబ్బండ వర్గాలు గులాబీ జపం చేయాల్సిందే.. గత సభలు మాదిరిగానే ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వైపే గ్రేటర్ జనం చూపులు సాగాయి.. రోజంతా రజతోత్సవ వేడుకపై విస్తృత చర్చ జరిగింది. నగరమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నది.

2లో



# పాక్‌కు నలుగురు తరలింపు

## పోలీసుల అదుపులో మరో యువకుడు

పహల్గాం ఉగ్రదాడి తర్వాత హైదరాబాద్‌లో పాకిస్థానీయులు ఉండకూడదంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పోలీసులు పాకిస్థానీయుల వివరాలపై ఆరా తీస్తున్నారు. పాకిస్థాన్ నుంచి షార్ట్‌టర్మ్ వీసాపై నగరానికి వచ్చిన పౌరులు నలుగురు ఉన్నారు. వీరిలో ఒకరు శనివారం వెళ్లిపోగా ఆదివారం మరో ముగ్గురు కూడా వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. సిటీ పోలీసులు నోటీసులు జారీ చేయడంతో వారంతా వేర్వేరుగా విమానంలో దుబాయ్‌కు వెళ్లి నట్లుతెలుస్తోంది. షార్ట్ టర్మ్ వీసా ఉన్నవారు ఆదివారం లోపు వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో షార్ట్ టర్మ్ వీసాపై వచ్చిన వారిలో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నారు. వీరిలో ఓ చిన్నారితో వచ్చిన మహిళ, మరో మహిళ ఆదివారం వెళ్లిపోగా పురుషుడు శనివారం శంషాబాద్ నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. లాంగ్ టర్మ్ వీసాలున్న 11 మంది విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో వారికి నోటీసులు జారీ చేయలేదని వారు తెలిపారు. ఈ క్రమంలో వివిధ రకాల వీసాలపై నగరంలో ఉన్న 208 మంది విరాలపై ఆరా తీయగా తెరపైకి వచ్చిన మరో అంశం హైదరాబాద్ డిటెన్షన్ సెంటర్‌లో బందీగా ఉన్న మహ్మద్ ఉస్మాన్ ఇక్రమ్ అలియాస్ మహ్మద్ అబ్బాస్ ఇక్రమ్ వ్యవహారం కీలకంగా మారింది. పాకిస్థాన్‌కు చెందిన ఇక్రమ్ విషయంలో ఖైదీలుగా ఉన్నా, కేసులు విచారణలో ఉండి పోలీసుల అదుపులో ఉన్నప్పటికీ వారిని వెనక్కు పంపడానికి కేంద్రం అనుమతి లేదని పోలీసులు తెలిపారు. సిటీసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో డిపోర్టేషన్ సెంటర్‌లో ఇక్రమ్ ఉన్న కారణంగా అతనిని ఇప్పట్లో పాకిస్థాన్‌కు పంపాలా వద్దా అనే విషయంపై క్లారిటీ రావలసి ఉందని సీసీఎస్ పోలీసులు చెప్పారు.

# బంగారం తాకట్టులో గోల్‌మాల్

జిల్లాలో ప్రభుత్వ రంగ, కో ఆపరేటివ్ బ్యాంకులు, ప్రైవేట్ గోల్డ్‌లోన్ సంస్థలు బంగారాన్ని తాకట్టు పెట్టు కుని రుణాలు ఇస్తున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోపాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని ప్రాంతాల్లో ప్రైవేట్ గోల్డ్‌లోన్ సంస్థలున్నాయి. ఒక్క రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలకు చెందిన పది కంపెనీలు ఉన్నాయి. ఒక్కో కంపెనీకి ఏరియాల వారీగా మూడు నాలుగు బ్రాంచ్‌లు ఉన్నాయి. తమిళనాడు కేంద్రంగా పని చేసే రెండు కంపెనీలకైతే ఐదు నుంచి ఆరు బ్రాంచ్‌లు ఉన్నాయి. ప్రభుత్వరంగ సంస్థ బ్యాంకుల్లోనైతే అకౌంట్ ఉన్న ఖాతాదారుల బంగారాన్ని తాకట్టు పెట్టుకుని రుణాలు ఇస్తారు. అప్రైజర్(బంగారం మదింపు చేసే వారు) లెక్కగట్టిన ఆభరణాల్లోని బంగారం విలువ, బరువు, నాణ్యతను బట్టి ఇవ్వాల్సిన రుణం మొత్తాన్ని నిర్ణయిస్తారు. ఆ బంగారం విలువలో 75శాతం వరకు రుణం ఇచ్చి మిగతా 25శాతాన్ని బ్యాంకులో మార్టిగేజ్ కింద లెక్కకడుతారు. రుణాలు ఇచ్చే సమయంలో వ్యాల్యువేషన్ చార్జీలు, లోన్ ప్రాసెసింగ్ చార్జీలను వసూలు చేస్తారు. ప్రైవేట్ సంస్థల్లోనైతే ఖాతాలు లేకున్నా ఆభరణా లపై రుణాలు ఇస్తారు. ఈ రుణాలు ఇచ్చే సమ యంలో తిరిగి చెల్లించే గడువును నిర్దేశించి వడ్డీ లెక్క గడతారు. అదే సమయంలో గడువులోగా చెల్లించక పోతే బంగారం వేలం వేసేలా అగ్రిమెంట్ చేసుకుం టారు. దీన్ని అదునుగా బంగారం వేలం జరుగుతుంది. ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనైతే రెండు మూడు సార్లు నోటీసులు ఇచ్చి, పత్రిక ప్రకటనలు ఇచ్చి వేలం వేస్తారు. ప్రైవేట్ సంస్థల్లో నోటీసులు ఇచ్చి నేరుగా వేలం వేస్తున్నారు. ఇక్కడే అసలు దందా మొదలవు తుంది. ఈ వేలం పాటల్లో ఇతరులు పాల్గొనకుండా బ్యాంకు అధికారులు, అప్రైజర్లు ఏకమవుతున్నారు.

# కదం తొక్కుతూ.. ఎల్కతుర్తి వైపు







గ్రేటర్‌లోని నలుమూలల నుంచి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా వరంగల్ సభకు చేరుకున్నారు. ప్రత్యేక వాహనాలను సమకూర్చుకుని గులాబీ జెండాలు, కండువాలు, టోపీలు ధరించి వినూత్న రీతిలో కదిలారు. ఆయా నియోజకవర్గ బాధ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు కార్యకర్తలతో కలిసి సభకు తరలివెళ్లారు. ఈ సభకు అన్నివర్గాల ప్రజానీకం తండోపతండాలుగా తరలివెళ్లింది. సైకిల్ నుంచి బస్సుల దాకా ర్యాలీలుగా వెళ్లారు. ఈ సందర్భంగా జై తెలంగాణ నినాదాలతో ప్రధాన రహదారులన్నీ హోరెత్తాయి. 25 ఏండ్ల బీఆర్ఎస్ పండుగను సబ్బండ వర్గాలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే డివిజన్ల వారీగా గులాబీ జెండాను ఎగరవేసి సభకు వెళ్లారు. అంబర్‌పేట అలీ కేఫ్ వద్ద మాజీ మంత్రి మహమూద్ అలీ, కాచిగూడ లింగంపల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బోయిన్‌పల్లి నుంచి ఎమ్మెల్యే మల్లారెడ్డి, బోరబండ నుంచి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, సోమాజిగూడ నుంచి ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ నుంచి మాగంటి గోపీనాథ్, మూసాపేట నుంచి మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, హయత్‌నగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బడంగ్‌పేట నుంచి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, జవహర్‌నగర్ నుంచి మాజీ మేయర్ మేకల కావ్య, ముషీరాబాద్ నుంచి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మెట్టుగూడ నుంచి ఎమ్మెల్యే పద్మారావు, ఏఎస్‌రావు నగర్ నుంచి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రేణులతో కలిసి సభకు వెళ్లారు. గ్రేటర్ నుంచి దాదాపు లక్షలాది మంది సభకు తరలివెళ్లి గ్రేటర్ గులాబీ సత్తాను చాటారు. కేసీఆర్ ఉపన్యాసం వినేందుకు టీవీల ముందుకు ఇంటిల్లిపాది పెద్దకొడుకు కేసీఆర్ అంటూ.. అవ్వా తాతల ఆనందం సిటీబ్యూరో: బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగను గ్రేటర్ ప్రజలు ఇంటిల్లిపాదిగా జరుపుకొన్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభకు వెళ్లలేని వాళ్లంతా సామాజిక మాధ్యమాలు, టీవీలకు అతుక్కుపోయారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపన్యాసం కోసం ఎంతగానో ఎదురుచూశారు. గ్రేటర్ ప్రజలంతా సాయంత్రం ఐదు గంటలకల్లా పనులన్నీ ముగించుకొని టీవీల ముందు కూర్చుకున్నారు. యువత యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రజతోత్సవ సభను తిలకించారు. కేసీఆర్ వేదిక మీదికి వచ్చి అభివాదం చేస్తున్న తరుణంలో పెద్దకొడుకొచ్చిండని ఇంట్లో ఉండే అవ్వా..తాతలు ఆనందపడ్డారు. కేసీఆర్ మాట్లాడినంతా సేపు ఆసక్తితో తిలకించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రత్యేక్ష ప్రసారం ద్వారా ప్రముఖ టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాల్లో లక్షల్లో వీక్షించారు. బీఆర్ఎస్ పాలనలో గుడిసెలు ఉన్నవారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తే నేడు చెరువుల పూడికలు తీయాల్సిన బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చుతున్నారని కేసీఆర్ నోటి వెంట రావడంతో టీవీల ముందు కూర్చున్నవారంతా పదేళ్లపాటు కేసీఆర్ అందించిన సుభిక్ష పాలనను గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ పాలనలో అడవుల రక్షణ కోసం హరితహారం చేపట్టిన తీరుపై నేడు హెచ్‌సీయూ భూముల కోసం పోరాడిన విద్యార్థులు, పర్యావరణ వేత్తలు గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ మాట్లాడుతున్న సందర్భంలో ప్రత్యేక్ష ప్రసారం జరుగుతున్నంత సేపు కామెంట్ బాక్స్‌లో 'సీఎం కేసీఆర్, సారే కావాలి, సారే రావాలి, తెలంగాణ విధాత'అంటూ కామెంట్లు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.



## అమావాస్య భోజన ప్రసాద వితరణ




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో ఆదివారం ఆర్యవైశ్య మహా సభ పట్టణ మండల సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ కొబ్బరి కాయ కొట్టి వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి పూజలు నిర్వహించి అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన తోపాటు పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్ లు మాట్లాడుతూ.. ప్రతి నెల దాతల సహకారంతో ప్రతి అమావాస్య రోజున భోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాతల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ లాంటి సేవా కార్యక్రమాలు ఆర్యవైశ్యుల అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సుమారు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చెయ్యడం జరిగిందని, అమావాస్య టీం సభ్యులు గార్లపాటి శ్రీనివాసులు, సంబు ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్, కిరణం అసోసియేషన్ పట్టణ, మండల సంఘం, వాసవి క్లబ్ ఆవోప, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**జిల్లెల్ల రాములు మాజీ సర్పంచ్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని జిల్లెల్ల రాములు మాజీ సర్పంచ్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరలకు విక్రయించడం ద్వారా రైతులు నష్టపోతున్నందున ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సహకాన్ని అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో సాగుకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎముక రవి, కుమ్మరి బాలకృష్ణ, తాడం పుల్లయ్య, శ్రీహరి, కుమ్మరి సాయిబాబు, కృష్ణారెడ్డి, డొక్కు బాలరాజు, దార పాండ్ , చిక్కొండ మల్లయ్య, పి.శ్రీశైలం, టి. నరసింహ, డొక్కు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు**




**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో స్పోర్ట్స్ క్లబ్ నారాయణపూర్ ఆధ్వర్యంలో, జిల్లా యువజన, క్రీడల శాఖ సంయుక్తంగా ఉచిత వేసవి శిక్షణ శిబిరం ను మే 1వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు నిర్వహించబడుతుంది. శిక్షణ శిబిరంకు సంబంధించినటువంటి క్రీడా మైదానాన్ని పరిశీలించడం జరిగింది అని స్పోర్ట్స్ క్లబ్ నారాయణపూర్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.నారాయణపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు వయస్సు 14 సంవత్సరాలు లోపు పిల్లలకు ఉచిత వేసవి శిక్షణ శిబిరములో టైక్వాండ , యోగాను,18 సంవత్సరాల లోపు పిల్లలకు వాలీబాల్ క్రీడలో ఉచితంగా మే 1వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు శిక్షకులచే పిల్లలకు నేర్పించబడుతుంది. కావున మండల కేంద్రంలోని 18 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాలకు వేసవికాలం సెలవులు దృష్ట్యా పిల్లలకు క్రీడలపై ప్రాధాన్యం కల్పించాలని ఇటువంటి ఉచిత శిక్షణ కేంద్రం లను వినియోగించుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు చరవాణి వైపు అలవాటు పడకుండా క్రీడల పై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించి, స్పోర్ట్స్ క్లబ్, నారాయణపూర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని మండల కేంద్రంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరుతున్నాము. శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత శిక్షణ పొందిన బాల బాలికలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదుల,కోచ్ ఫిజికల్ డైరెక్టర్ సుక్కగిరి, సామాజికవేత్త బైకని నరేందర్, సభ్యులు చిలువేరు రాజు, గొల్లూరి యశ్వంత్ సాగర్, సికిలమెట్ల సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లిన

**రాజపేట బీఆర్ఎస్ మండల శ్రేణులు**



**రాజపేట, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో%*% ఆలేరు నియోజకవర్గం రాజపేట చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరంగల్ సభను విజయవంతం చేసేందుకు తరలి వెళ్ళారు. పెద్ద సంఖ్యలో యువకులు మహిళలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ%*% మేము ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ కోసం కేసీఆర్, కేటీఆర్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం %*% గులాబీ సైనికులుగా%*% తెలంగాణ సేవకులుగా%*% బీఆర్ఎస్ జెండా ను మోస్తూ నే ఉంటామని అన్నారు. అనంతరం జై తెలంగాణ జై జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం నాడు శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్ మరియు హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గాంధీజీ విద్యాసంస్థల సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మెడిసిన్స్ ను అందించారు. ఈ వైద్య శిబిరంలో నొప్పులు, ఎముకల జాయింట్స్, బిపి, షుగర్, కిడ్నీ మరియు స్త్రీల వ్యాధుల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను అందజేశారు. అదేవిధంగా రక్తపోటు తనిఖీలు, షుగర్ పరీక్షలు, డెన్సిటీ టెస్ట్ లను ఉచితంగా నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం అద్భుతమైన విజయాన్ని సాధించి, 400 మందికి విలువైన ఆరోగ్య సేవలు అందించింది. ఇలాంటి మంచి కార్యక్రమంను ప్రజలకు నిర్వహించినందుకు గాను శ్రీనివాస హాస్పిటల్ మరియు హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు రైస్ మిల్ అసోసియేషన్ నల్గొండ తాలూకా సెక్రెటరీ తేలుకుంట్ల శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జె. నరేందర్ రెడ్డి, నొప్పుల స్పెషలిస్ట్ డాక్టర్ గంగాధర్, యూరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నిషిత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మారుతీ రావు , ఫిజియోథెరపీ డాక్టర్ సౌమ్య, ఫార్మసిస్టు వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ముషరఫ్, పావని, మౌనిక, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఆంజనేయులు, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తా

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) మిర్యాలగూడ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో**

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి.:** మాడుగులపల్లి:లినిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్ వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేశవ శంకర్ నాయక్ అన్నారు.. నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలోని మండల విద్య అధికారి కార్యాలయంలో మండల టీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఎస్ కె రసూల్, కార్యదర్శి దర్శనం రాంబాబు ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మిర్యాలగూడ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా లిఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ముఖ్యపాత్ర వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో టిఆర్ఎస్ నాయకులు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని అనేకసార్లు వాగ్దానాలు చేసి ఎవ్వరికి కూడా ఇవ్వకుండా తెలంగాణ జర్నలిస్టుల అందరిని మోసం చేసి, భయం భ్రాంతులకు గురిచేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.. ఇప్పుడు మా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టుల హక్కులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం, నిజాలను నిర్భయంగా రాయండి, తప్పు చేస్తే తప్పు అని రాయండి అంతేకానీ ఎవరో చెప్పారు అని తప్పుడు వార్తలు రాసి మీకు, మీ సంస్థకు చెడ్డ పేరు తేవద్దని కోరారు.. మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా నా వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... జిల్లా, మండలాల జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూ విజయాలను సాధిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే(ఐజేయు) సంఘమని అన్నారు.. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆర్టీసీ బస్సులలో సౌకర్యం కల్పించిన ఘనత, జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందించడం కోసం కృషి చేస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘమని అన్నారు.. మా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డులు సౌకర్యం కల్పిస్తా అని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు టియుడబ్ల్యూజే జర్నలిస్టుల అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని అన్నారు.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే విజయాలను సాధించలేమని అందరం కలిసికట్టుగా ఉంటేనే అనేక విజయాలను సాధిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు శాలువతో ఘనంగా సన్మానించి, మండలలలోని జర్నలిస్టుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు నాగయ్య, శ్రీనివాస్, యాదగిరి, చంద్రశేఖర్, మాడుగులపల్లి తాజా మాజీ జడ్పీటీసీ సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి, కొండేటి మల్లయ్య,వివిధ మండలాల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు..

# ఆల్ ఇండియా మోటార్స్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ కు వెళ్లిన సింగాపురం మల్లారెడ్డి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మిర్యాలగూడ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు, చండూరు మండలం అంగడిపేటకు చెందిన సింగాపురం మల్లారెడ్డి చండీగఢ్లో జరుగుతున్న ఆల్ ఇండియా మోటార్స్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ ( నేషనల్ ట్రాన్స్పోర్ట్ బస్ అండ్ ట్రక్)మీటింగ్ కి ఆదివారం తరలి వెళ్లారు. ఈ సమావేశానికి కి దేశవ్యాప్తంగా చాలా తక్కువ మందికి ఆహ్వానం ఉంటుంది. మిర్యాలగూడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉండడంతో ఆల్ ఇండియా మోటార్స్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ మేనేజింగ్ కమిటీ (ఎం సి) మెంబర్ గా ఈయనకు అవకాశం ఇచ్చారు. దీంతో చండీగఢ్లో జరిగే సమావేశానికి వెళ్లే అరుదైన అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు స్థానికులు అభినందనలు తెలిపారు.



# డివైడర్ ఏర్పాటు చేశారు... గోడ నిర్మాణం ఆపారు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణలో భాగంగా డివైడర్ ఏర్పాటు చేస్తున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఎదుట కూడా డివైడర్ ఏర్పాటు చేశారు. కొద్ది ముందర యూనియన్ బ్యాంక్ ఎదుట యూటర్న్ ఏర్పాటు చేశారు. ఇంతవరకు బానే ఉన్నా డివైడర్ పొడవునా గోడ నిర్మిస్తూ వస్తున్నారు. సర్వాయి పాపన్న విగ్రహం ఎదుట మాత్రం గోడ నిర్మించకుండా అలాగే వదిలేశారు. ఇక్కడ ఎందుకు గోడ నిర్మించడం లేదనేది సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ రాజకీయ రంగు పులుముకుంది అనే గుసగుసలు వినబడుతున్నాయి. ఇంతకు ఇక్కడ డివైడర్ పూర్తయిన లేక యూటర్న్ ఏర్పటయ్యానో ఇక్కడ ఎవరిది పై చేయి కానుందో అసలు మతలబు ఏంటి అనేది వచ్చే కథనంలో క్రైమ్ మిర్రర్ మీ ముందుకు వస్తుంది.




# జాతి అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఎరుకల జాతి అభివృద్ధి,హక్కుల కోసం ముందుకు సాగాలంటే అందరూ ఐక్యంగా నిలబడి పోరాడాలని ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి సమ్మయ్య అన్నారు.ఆదివారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి సమ్మయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడుగా సముద్రపు జగదీష్,ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్ మండల మహిళా అధ్యక్షురాలుగా అంగిడి నాగలక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా కోట లలితను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి సమ్మయ్య మాట్లాడుతూ ఎరుకల సంఘాన్ని అన్ని జిల్లాలలో విస్తరింప చేసి సంఘాలకు అతీతంగా కార్యాచరణలు తీసుకుని ముందుకు వెళ్లడమే సంఘం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతనంగా ఎన్నుకున్న సంఘం మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మేడ సాయిలు, అంగిడి వెంకన్న,అంగిడి సమ్మయ్య, అంగిడి సురేష్, సముద్రపు నాగరాజు , సముద్రపు సారయ్య, మేడ సమ్మయ్య, అంగిడి శీను,మేడ బుర్రయ్య,మేడ వంశీ, మేడ నాగసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు కన్నీటిని మిగిల్చిన అకాల వర్షం

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఉదయం కురిసిన అకాల వర్షం రైతన్నలకు అన్నిటిని మిగిల్చింది. ఆరుగాలం కష్టించి రైతన్నలు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు అమ్ముకునేందుకు తీసుకురాగా అకాల భారీ వర్షానికి ధాన్యం తడిసిపోయింది. వలిగొండ మార్కెట్ యార్డ్ లో అకాల వర్షానికి ధాన్యం కొట్టుకపోగా మహిళా రైతులు కొట్టుకుపోయిన ధాన్యాన్ని రక్షించుకునేందుకు చేసిన ప్రయత్నం పలువురిని ఆవేదనకు గురి చేసింది. భారీ వర్షం తగ్గగానే మార్కెట్ యార్డ్ లో ఎటు చూసినా కాలువలు తలపించే నీటి నుండి తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు ఎన్నో పాట్లు పడాల్సి వచ్చింది. తడిసిన తమ ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే చేసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.




## మోడీ నేతృత్వంలో దేశం ముందుకు సాగుతోంది. మైలార్ దేవ్ పల్లి డివిజన్ నాయకుడు వెంకట రమణ గుప్తా



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ ):**రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో ఆదివారం నిర్వహించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కి బాత్" 121వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు వెంకట రమణ గుప్తా మాట్లాడుతూ.. ప్రధాని మన్ కి బాత్ దేశ యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది. సామాజిక విలువలు, దేశ అభివృద్ధి పట్ల యువతలో చైతన్యం పెంచే కార్యక్రమంగా ఇది రూపుదిద్దుకుంది. మోడీ నేతృత్వంలో దేశం ముందుకు సాగుతోందన్నారు. మైలర్ దేవ్ పల్లిలో కూడా పార్టీ కార్యకర్తలు సమష్టిగా ప్రతి మన్ కి బాత్ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారు. ఇది మనందరికీ గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి , గోపాల్ నాయక్, రాజుస్వామి, శంకర్, మధుసూదన్ రెడ్డి , కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిక్షం

- ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సభకు తరలి వెళ్లిన సంస్థాన్ నాయకులు

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సంస్థాన్ నారాయణపూర్ గ్రామ శాఖ తెలంగాణ బిక్షం ఆధ్వర్యంలో పలువురు నాయకులు జెండా ఆవిష్కరించి అనంతరం బస్సులు,కార్లల్లో వరంగల్ బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా తెలంగాణ బిక్షం మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ స్పీచ్ ను వినేందుకు తాము అభిమానంతో బయలుదేరి వెళ్ళామన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శంకర్, బాకారం నాగరాజు, చిలువేరు యాదయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వార్ధ రాజకీయాల కొరకే వరంగల్ సభ

- పదేళ్లలో ఎన్నడూ తెలంగాణ విగ్రహాన్ని పట్టించుకోలేదు
- వరంగల్ సభకి తెలంగాణ ఉద్యమ కారులు ఎవరు వెళ్ల లేరని విమర్శ
- స్వార్ధపరులైన వలసవాదులు మాత్రమే వరంగల్ సభకు వెళ్తున్నారని
- మిగిలిన ఆస్తి దోచుకోవడానికి తెలంగాణ తల్లి అలంకరణ చేస్తున్నారని హెద్దేవా
- తెలంగాణ ఉద్యమకారుడు, %xచీఖజ% ఫెడరేషన్ హత్నూర మండల అధ్యక్షుడు
- భట్టు మారుతి రాజు ఘాటైన వ్యాఖ్యలు



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:** తెలంగాణ ఆస్తిని దోచుకోవడానికి తెలంగాణ తల్లికి ముస్తాబు చేశారని తెలంగాణ ఉద్యమకారుడు, %×చీఖజ% ఫెడరేషన్ హత్నూర మండల అధ్యక్షుడు భట్టు మారుతి రాజు ఘాటైన వ్యాఖ్యలు చేశాడు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్నన్నాళ్లు ప్రభుత్వ ఆస్తులను దోచుకోవడానికి సమయం సరిపోయింది తప్ప తెలంగాణ తల్లిని అలంకరించడానికి సమయం దొరకలేదని విమర్శించారు. ఇప్పుడు తిరిగి మిగిలిన ఆస్తి దోచుకోవడానికి తెలంగాణ తల్లి అలంకరణ చేస్తున్నారని హెద్దేవా చేశాడు. బిఆర్ఎస్ నాయకులు దౌల్తాబాద్లోని తెలంగాణ తల్లి మండపానికి పూర్వ వైభవం తెచ్చేలా నాటకాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎలాంటి సాధన కృషి చేయనటువంటి కొందరు రాజకీయ స్వార్థపరులు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం చేసే వాళ్లను చూసి వీళ్లా తెలంగాణ సాధించేది అని ఎద్దేవా చేసినవాళ్లు ఈరోజు తెలంగాణ తల్లికి అలంకరణ చేసి దండలు వేసి దండాలు పెట్టడం కన్నతల్లి ఆస్తి కోసం ఆప్యాయత చూపుతున్నట్లుగా ఉందని హేళన చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రశేఖర రావు ప్రభుత్వంలో ఉండి కూడ జూన్ 2 న ఏ ఒక్క సంవత్సరం కూడ అధికారికంగా దౌల్తాబాద్ లోని తెలంగాణ తల్లికి అలంకరణ చేయలేదని విమర్శించారు. ఉద్యమకారులను ఏనాడు గుర్తించలేదు కానీ ఈరోజు తన సొంత లాభం కోసం పార్టీని బతికించుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కొంతమంది స్వార్థ రాజకీయ కార్యకర్తలను పోగుచేసుకుని వెలుతున్నారని విమర్శించారు. నిజమైన తెలంగాణ సాధకులు ఎవరు వరంగల్ సభలో పాల్గొనడం లేదని విమర్శించారు. ఈ వరంగల్ సభకు వెళ్లే వారిలో ఒక్కరు కూడ తెలంగాణ సాధనలో పాల్గొన్న వారు కాదని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పార్టీలో ఉన్నవారు కాదు అందరూ స్వార్ధపరులైన వలసవాదులు మాత్రమే వరంగల్ సభకు వెళ్తున్నారని అన్నారు. నిజమైన ఉద్యమకారులు తెలంగాణ సాధకులు ఎవరు సభకు వెళ్లడం లేదని చెప్పారు. బిఆర్ఎస్ రాజకీయ లబ్ధి కోసం రజతోత్సవం చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా దౌల్తాబాద్ తెలంగాణ తల్లి మంటపాన్ని అలంకరణ చేశారని దుయ్యబట్టారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఏ ఒక్క సంవత్సరం కూడా తెలంగాణ తల్లికి అలంకరణ చేయలేదని విమర్శించారు.

# హత్నూర లో ఘోర రోడ్డు ప్రమాదం

- కారు, బైక్ డి ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు
- క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ అస్పత్రికి తరలింపు
- 100 మీటర్లు మహిళను ఈడ్చుకుంటూ పోయిన కారు
- కారులో ఉన్న వ్యక్తులు పరార్ అమృత అనే మహిళ మృతి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:** సంగారెడ్డి జిల్లా, హత్నూర మండల పరిదిలోని దేవుల పల్లి శివారులో లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు తొ వేగంగా వచ్చి బైక్ ను డి కొనడంతో అమృత(45) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. బైక్ పై ఉన్న దంపతులు కారు వేగంగా గుద్దడంతో సాయి కృపాకర్ మరియు ఆయన భార్య అనూష గాల్లోకి ఎగిరి కారు అద్దం పై పడ్డారు. మృతురాలు అమృతను కారు డ్రైవర్ 100 మీటర్ల వరకు రోడ్డు పై ఈడ్చుకుంటూ వెళ్లడంతొ ఆమె అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఈమె చిలిపిచెడు మండలం అజ్జమరి గ్రామానికి చెందిన మహిళగా స్థానికులు గుర్తించారు. ముగ్గురికి గాయాలు కాగ ఒక మహిళా కాలు ఇరిగింది. చిన్న పాప చెయ్యి విరిగింది. క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్సు లొ తరలించారు. నర్సాపూర్ నుండి అతివేగంగా వచ్చిన కారు హత్నూర నుండి దౌల్తాబాద్ వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కార్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అందరు ఒకే కుటుంబానికి చెందిన వారుగా స్థానికులు తెలిపారు.







## సి ఐ టి యు జనరల్ బాడీ సమావేశం

- పాల్గొన్న జిట్ట నాగేష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఎన్నో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నేటి పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాడవాడలా ఎర్ర జెండాలను ఎగురవేసి, కార్మిక ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు.రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు ) అధ్యక్షులు ఏళ్ల మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సిఐటియు ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి శంకరయ్య, బొడ్డు బాబురావు, మోహన్ రెడ్డి, తిరుపతి, నాగయ్య,సిరిపంగి యాదయ్య, వడ్డెపల్లి శంకర్,బరాల స్వామి, తాండూరు చంద్రం,మోహన్ రెడ్డి, అజీజ్,దూడెల యాదయ్య,జిట్ట స్వామి,పాలు లక్ష్మయ్య, మేడి శేఖర్, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ ఆసుపత్రి సేవలు అద్భుతం

- మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ప్రాంతంలో రోగులకు విశేష సేవ అందిస్తున్న రాందేవ్ ఆసుపత్రి సేవలు అద్భుతం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం రాందేవ్ ఆసుపత్రిలో మున్సిపల్ కార్మికుల మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో స్కానింగ్ విభాగాన్ని శేరి సతీష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాందేవ్ ఆసుపత్రి రోగులకు సేవలు అందిస్తూనే సమాజానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులు, పోలీసులతో పాటు మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగాల నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. సమాజ హితానికి కృషి చేస్తున్న రాందేవ్ ఆసుపత్రి వైద్య సారథులు డాక్టర్ కమలాకర్ రావు, సీఈవో డాక్టర్ యోబు లతోపాటు వైద్య బృందాన్ని అభినందించారు. ఈ




కార్యక్రమంలో మాజీ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ మేకల మైఖేల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,కొమ్ము బాబు, రామకృష్ణారెడ్డి గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బంధర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి
- బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శివ

**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోగల పటేల్ కుంట పార్కు దగ్గర బందర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శివ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న కాంట్రాక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నని,



తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. డాక్టర్స్ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు.

# ప్రవేట్ విద్యాసంస్థలకు వెళ్లి డబ్బులు వృధా చేయొద్దు

- బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి





**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** ప్రైవేట్ విద్యా సంస్థలకు వెళ్లి డబ్బులను వృధా చేయొద్దని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మాధవరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యాసంస్థల పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉన్నత విద్యార్హతలు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు మధ్యాహ్న భోజనాన్ని సర్కారు ఉచితంగా అందిస్తుందని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్, బి.రాధ, స్కావెంజర్ గంగమ్మ, తల్లిదండ్రులు బండి సంతోష తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం 16వ డివిజన్ లోని పాశ్ కాలనీ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, జ్ఞానేశ్వర్ చారి, ఉద్యమకారులు యాదగిరి ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, ఐతరాజ వెంకటేశ్, వెంకటచారి, దండు మహేందర్, ఫీరోజ్, సత్యం గోపాల్ యాదవ్, సహదేవ్, సుధాకర్ యాదవ్, జానకి రాం సాగర్, రాజ శేఖర్ సాగర్, కిశోర్ సాగర్, బద్యా నాయక్, మహ్మద్ ఆలీ, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన బండి రమేష్, వెంకటేశ్వరరావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని వివిధ డివిజన్ లకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు సుమారు 7లక్షల 20 వేల రూపాయల విలువ గల చెక్కులను కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని జీవీర్ కార్యాలయం వద్ద కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, వాసు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, రమణ, నరేందర్, బండి సుధ, జ్యోతి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మన్యం లో మాణిక్యం తాళ్లూరి తిరుణ హరిబాబు

- సేవలలో రారాజు
- సేవల ఫలితం.. డాక్టరేట్ అందలం..
- ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ (ఆసియా ఇంట ర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందజేత,
- తెలుగు రాష్ట్రాల్లో హరిబాబు కి పలువురి ప్రశంసల వర్షం.

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రియల్ 27 :**సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు... పాల్వంచ పట్టణంలో. ఆరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రం కు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ (ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుసూర్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న తనం నుంచి పడ్డ కష్టాలు అతన్ని ఉంటది గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయి అన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసునుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చా అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో



చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానంఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో విద్యా. సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# కళ తప్పుతున్న సుందరీకరించిన చెరువులు

- కోట్లు వెచ్చించారు గుర్రపు డెక్కకు వదిలేశారు
- ఆరంభ శూరత్వంలా ప్రభుత్వ పనులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పట్టణీకరణతో కుదించుకుపోతున్న చెరువులను భావితరాలకు అందించాలనే సదుద్దేశంతో మీర్పేట్ కార్పొరేషన్ లో కార్పొరేషన్ కి తలమానికలుగా ఏర్పడిన మూడు చెరువులైన పెద్ద చెరువు, మంత్రాల చెరువు, చందనా చెరువులు గొలుసుకట్టు చెరువులుగా గతంలో ఈ ప్రాంతవాసులకు సాగునీరు తాగునీరు అందించిన చెరువులకు సంబంధించి ఎఫ్టిఎల్, బఫ్ఫర్ జోన్లలో పలు నివాస వ్యాపార సముదాయాలు వెలిశాయి. కుదించుకుపోయి మిగిలిన చెరువుల నైనా కాపాడి భావితరాలకు అందించాలనే సదుద్దేశంతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గత ప్రభుత్వంలో మంత్రి హొదాలో ఈ ప్రాంత చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగింది. తీగల కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించిన ఆ పనులు ముందుకు సాగలేకపోయాయి. 2020లో కురిసిన భారీ వర్షాల వల్ల ఈ చెరువుల్లోకి భారీ వరద నీటితో పలు కాలనీలు నీట మునిగాయి. వీటన్నిటికీ పరిష్కార దిశగా 23 కోట్ల నిధులతో ట్రంక్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ప్రణాళిక లోపం నాసిరకం పనులతో వర్షాల సమయంలో జిల్లెల్లగూడ మీర్పేట్ లో నిర్మించిన ట్రంక్ లైన్ తో పలు కాలనీలోకి వరద నీరు చేయడం జరిగింది దీంతో అదనపు నిధులు కేటాయింపుతో ట్రంక్ లైన్ నిర్మాణ పనులు పూర్తవడం జరిగింది. చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు అభివృద్ధి కోసం తొమ్మిది కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటివరకు కొనసాగుతూనే ఉన్నాయి. మంత్రాల చెరువు సుందరీకరణకు రెండు కోట్ల నిధుల కేటాయింపుతో, చందనా చెరువు అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులతో చెరువుల కట్ట చుట్టూ గ్రిల్స్, తెలంగాణ తల్లి విగ్రహం, వాకింగ్ ట్రాకింగ్ తో పాటు సందర్శకులు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పరచడంతోపాటు పిల్లలు పెద్దల వ్యాయమా నిమిత్తం ఓపెన్





జిమ్ ఏర్పాటు చేయడమే కాకుండా హెచ్ఎండిఏ నిధులతో చెరువు కట్టపై లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్ని కోట్ల పెట్టి చెరువులను సుందరీకరించిన నిర్వహణ లేకపోవడంతో చెరువుల్లో గుర్రపు డెక్క పేరుకుపోవడం, కొంతమంది జనాలు వంద రూపాయలకు కక్కుర్తి పడి తమ ఇంటిలో పోగైన చెత్తను పాలిథిన్ కవర్లో పెట్టి చెరువుల్లో వేయడం, చేపట్టిన సుందరీకరణ పనుల్లో నాణ్యత లోపాలతో సుందరీకరించిన చెరువులు కాస్త అందవిహీనంగా తయారవుతున్నాయి. చెరువులో చెత్త వేయకుండా నిఘ పెట్టడంతోపాటు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డొక్కను తొలగించి ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం సూచించే విధంగా చూడాలని ప్రజల కోరుతున్నారు.



# జెండా ఎగిరేసి రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు..

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న వరంగల్ రజతోత్సవ సభకు భారీ ఎత్తున బయలుదేరడం జరిగింది. ప్రతి గ్రామాలలో పార్టీ జెండా ఎగిరేసి కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ సభకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా కెసిఆర్ నిర్వహిస్తున్న రజతోత్సవ సభ విజయవంతంగా జరుగుతుందన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వన మేమంతా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నర్రి నరసింహ,నారాయణపుర్ గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం,కార్యకర్తలు జక్కిడి ధన్వంత్ రెడ్డి, ఎడ్ల సత్తయ్య జక్కిడి యాదిరెడ్డి, రాచకొండ గిరి, ఉప్పల అంజనేయులు, రాసాల వెంకటేశం, పాలకుర్ల సతీష్,ఉప్పల శ్రీను, ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు శంకర్, చింత కింది ఉష,కొప్పు రామకృష్ణ,వినుకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాకలో పద్మశాలి కుల సంఘం ఎన్నికలు

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం పుట్టపాక పద్మశాలి కుల సంఘం ఎన్నిక ఆధివారం సంఘం ఎన్నికల స్టీరింగ్ కమిటి ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించినారు. ఆధ్యక్ష్య స్థానంకు గాను గజం సత్యనారాయణ, కొలను వెంకటేశంలో పోటిలో నిలిచినారు. 8మంది కార్యవర్గ సభ్యులుగా గాను 19మంది బరిలో నిలిచినారు. మొత్తం 1276 ఓటర్లుకు గాను 989 మంది ఓట హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోలైన ఓట్లును 40 రౌండ్‌లలో లెక్కించనున్నారు. ఆర్థరాత్రి వరకు ఓటింగ్ కౌటింగ్ పూర్తియ్యే అవకాశం ఉంది. ఎన్నికల వద్ద ఏలాంటి అవాంచనీయమై సంఘటనలు జరగకుండ పోలీస్‌లు బందోబస్తు నిర్వహించినారు.





## మణికొండలో ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ వీక్షించిన నాయకులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ భారతీయ జనతా పార్టీ శాఖ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ 121వ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగినటువంటి ఉగ్రవాదుల ఘటన తనను తీవ్ర మనోవేధనకు గురి చేసిందన్నారు. ఉగ్రవాదుల కాల్పులలో మరణించిన వారి ప్రతి కుటుంబానికి తన సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ఉగ్రవాదం పై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ పోరెడ్డి కిషోర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మాజీ ఎంపీటీసీ ఎం.రాఘవరెడ్డి, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వినోద్, డి.రాజేష్, బి.కుమార్, రేఖ, ఆనందరావు, బి.శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద సేవ



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ముందు అన్నప్రసాద సేవ, ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఓలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### మారుతీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గండిపేట్(క్రైం మిర్రర్):** మారుతీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఐ.లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా రతన్‌రెడ్డి, ఏ.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.గంగాధర్‌రావు, సహాయ కార్యదర్శులుగా డి.సాగర్, కె.మమత, కోశాధికారిగా ఎం.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కె.మల్లారెడ్డి, కె.నర్సింగరావు, వి.శ్రీకారిని, ఎస్.నాగభూషణం, కె.ఆర్.స్వామి, ఎస్.నరేష్, ఇజ్రాయిల్, కె.లక్ష్మణరావు, రామకృష్ణారెడ్డి, పలని స్వామి, బి.రాంబాబు, బి.సత్యనారాయణలు ఎన్నికైయ్యారు.



# గుట్ట సాటున గుట్టుసప్పుడు కాకుండా అక్రమ వెంచర్

- నర్సాపూర్ ప్రభుత్వ భూముల్లో దర్జాగా వెంచర్ ఏర్పాటు
- ఇది ప్రభుత్వ భూమా..? అయితే వెంచర్ కి ఎవరు అనుమతి ఇచ్చారు
- పట్టా భూమైతే అనుమతులు ఎందుకు పొంద లేదు
- ఈ భూ భాగోతంలో ఎవరి పాత్ర ఎంత..? అసలు సూత్ర దారి ఎవరు
- ఈ అక్రమ వెంచర్ లో రాజకీయ నాయకుల హస్తం ఏమన్నా ఉందా..?
- ఉంటే ఆ భూ భకాసురుడు ఎవరు..? వెయ్యిడాలర్ల ప్రశ్న
- అది ప్రభుత్వ భూమి అయితే చర్యలు తప్పవు అంటున్న ఆర్డీఓ మహిపాల్





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:** అది ఒక ప్రభుత్వ భూమి అందరి కన్ను దానిమీదే, సామాన్య ప్రజల నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారుల వరకు, రాజకీయ నాయకుల నుండి భూ బకాసురుల వరకు అందరి కన్ను ఆభూమి పైనే పడ్డది. గుట్ట సాటున గుట్టుసప్పుడు కాకుండా అక్రమ వెంచర్ చేసి అక్రమార్కులు బాగానే కాసులు సంపాదిస్తున్నారు. సుమారు 10 ఎకరాల భూమి అక్రమమార్కుల కబంధ హస్తలలో చిక్కుకొని అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఇక వివరాల్లోకి వెలితే మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ కేద్రంలో జరుగుతున్న తతంగం ఇది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న ప్రజా ప్రతినిధులు కాని, ప్రభుత్వ అధికారులు నిద్రావస్థలో మునిగిపోతున్నారు. సర్వే నంబర్ 76, 79 ఇట్టి నెంబర్లు భూముల్లో ఈ కబ్జాల పరంపర కొనసాగుతున్నది. ఇక్కడ కొంత మంది 60 గజాల నుండి 200 గజాల వరకూ ఇండ్లు కూడ నిర్మించారు. కొంతమంది అయితే పిల్లర్లు వేసి మరి బిల్డింగులు నిర్మిస్తున్నారు. మరికొంత మంది హద్దురాళ్లు పాతుకొని తమదని పేర్లు ఫోన్ నెంబర్లు పెట్టి కబ్జాలో ఉన్నారు. దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమి మొత్తం కబ్జాకి గురైనట్టు తెలుస్తుంది. కొంత మంది భూ బకాసురుల నోటరీ చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నారు. 100 సంవస్తారాలకు లీజుకిచినట్ల డాక్యుమెంట్ తయారు చేసి అమ్మినట్టు నాటకం ఆడుతున్నారు. 79 సర్వే నబర్ లొ ఇండ్లు కట్టి మరి నోటరీ చేసి అమ్ముతున్నారు. ఇది ప్రభుత్వ భూమా..? అయితే వెంచర్ కి ఎవరు అనుమతి ఇచ్చారు. పట్టా భూమైతే అనుమతులు ఎందుకు పొంద లేదు. ఈ భూ భాగోతంలో ఎవరి పాత్ర ఎంత..? అసలు సూత్ర దారి ఎవరు..?. ఈ అక్రమ వెంచర్ లొ రాజకీయ నాయకుల హస్తం ఏమన్నా ఉందా..? ఉంటే ఆ భూ భకాసురులు ఎవరు..? అని వెయ్యిడాలర్ల ప్రశ్నగా మిగిలి పోయింది. నర్సాపూర్ ఆర్డీఓ కె.మహిపాల్ వివరణ: నర్సాపూర్ లోని అక్రమ వెంచర్ నిర్మాణం పై స్థానిక ఆర్డీఓ కె. మహిపాల్ ని క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వివరణ కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఆ వెంచర్ గురించి తమ దృష్టికి రాలేదని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామమని వివరణ ఇచ్చారు. ఇక మీదట ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన, లావణ్య పట్టా, పరంపొగు, ప్రభుత్వం భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసి వ్యాపారం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేద ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
## మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

**గండిపేట్(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఆదివారం మణికొండలో బీఆర్ఎస్ జెండాలను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భారతదేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని అన్ని విధాల పురోభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఘతన సాధించారన్నారు. పార్టీ పుట్టి 24 వసంతాలు పూర్తి చేసుకోని 25వ సంవత్సరంలో అడుగెడుతున్న శుభ సందర్భంగా వరంగల్ ఎల్కతుర్తిలో రజతోత్సవ సభకు ఊరు వాడ ఉప్పెనలా గులాబీ దండు కదం తొకుతూ ఆదివారం మణికండ మున్సిపల్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు నెక్నాంపూర్ కూడలిలో, పుప్పాలగూడ నర్సింహ్మా స్వామి ఆలయం కూడలిలో, పాత ఆంధ్ర బ్యాంకు కూడలిలో, శివాజీ నగర్ కూడలిలో, హుడా కాలనీ శ్రీజా కూడలిలో, మర్రి చెట్టు కూడలిలో పార్టీ జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అందరూ కలిసి కట్టుగా పండుగ వాతావరణాన్ని తలపించేలా ముందుకు ఆసగుతున్నామన్నారు. ల్యాంకో హిల్స్ వద్దకు చేరుకోని ఐదు బస్సుల్లో, 20 కారుల్లో జై తెలంగాణ, ఛలో వరంగల్, కేసీఆర్ నాయకత్వం, కేటీఆర్ నాయకత్వం, సబితమ్మ నాయకత్వం, కార్తీక్‌రెడ్డిల నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో రజతోత్సవ సభకు తరలివెళ్లారు.



